# వెల్‌విషర్

**పెరుక రాజు**

అద్దం ముందు నోరు తెరచి, తల ఊపుతూ, కళ్ళు మూస్తూ, తెరుస్తూ ప్యాంట్ పైకి జరుపుకుంటూ కాళ్ళు చేతులు ఆడిస్తూ ఛాతీని అద్దంలో చూసుకుంటూ చొక్కా వేసుకొని నిలబడ్డాడు సమీర్. బయటెవరో చూస్తున్నారనుకొని వెనుకవైపు చూశాడు. కిటికీలోంచి చూస్తూ ముసిముసిగా నవ్వుతూ కనబడింది పక్కింటి రజని.

''పోవడానికి రెడీ అయ్యావా! ఏంటి?'' రజని అడిగింది.

''ఆఁ'' అన్నాడు సమీర్. రజని కిటికీ ప్రక్కనుండి వచ్చి దర్వాజ దగ్గర నిలబడింది.

''అందరూ ఇంటికి వచ్చేవేళ, అది పిశాచి దారిలో వెళ్ళే సమయం అని మా ఆయన పనికి వెళ్తాడు, నవ్వుతూ చెప్పింది. రజని మాటలు సమీర్‌కు రుచించ లేదు.

''24 గంటలూ ఫ్యాక్టరీలో పనిచేసే ఉద్యోగికి ది మామూలేనంటూ... ప్రవీణ్ పడుకున్నాడా ఏంటి?'' అని లోపలికి తొంగి చూశాడు సమీర్.

''లేడు ఆయన డాక్టర్ దగ్గరికి వెళ్ళాడు'' రజని కళ్ళలో నీళ్ళు తిరుగుతున్నాయి.

ప్రవీణ్ గురించి తెలిసిన సమీర్ ''దేవుడు మీకో బిడ్డనిస్తే బాగుండేది'' అన్నాడు.

''ఆయన గూర్చి తెలుసా నీకు? సంతానం కలిగే భాగ్యవుందా నాకు? చూడు నేనెంత వీకౌతున్నానో!'' అన్నది.

ప్రవీణ్ ఆరోగ్యం గూర్చి సమీర్‌కు తెలుసు. బాధనిపించింది. అయితే ఇంక ఏమి మాట్లాడినా బాగుండదనుకొని ''ఏంటి తొందరా! అంతా బాగానే జరుగుతుంది'' అని బూట్లు వేసుకొని, బ్యాగు తీసుకొని, తాళం పట్టుకొని, రజనివైపు చూశాడు.

రజని దర్వాజను విడిచి దగ్గరికి వచ్చి, కాళ్ళు ఆడిస్తూ, సమీర్ భుజాన్ని తట్టి కొంచెం జరిగి ''రేపు హాలిడే కదూ! రూంలోనే వుంటావుగా!'' అన్నది.

సమీర్ రూముకు తాళం వేస్తూ ''యస్ బట్ వై'' అని అడిగాడు.

''రేపు చెబుతానంటూ'' రజని నవ్వుకుంటూ లోనికివెళ్ళింది.

సమీర్‌కు డ్యూటీ సమయం కావడంతో 'యస్. వన్ టైమేగా' అనుకొని స్టైల్‌గా వెళ్ళాడు.

సమీర్‌కు ఇంకా పెళ్ళి కాలేదు. యన్.జి.ఓ. సంస్థలో నామినేటెడ్ పదవి 'పాత మందులు మరియు చికిత్సా పద్ధతులు' విభాగంలో రీసెర్చి మెడికల్ ఆఫీసర్. అక్కడి చిన్నా పెద్ద గ్రామాలు మరియు పట్టణమంతా తిరుగుతూ జనాలందరికీ పరిచయం అయ్యాడు. స్పెషల్ మెడిసిన్స్ అండ్ ట్రీట్‌మెంట్ పద్ధతుల ఆవశ్యకత, డూస్ & డోన్ట్స్ లిఖిత పూర్వకంగా కలెక్టు ఏసి పుస్తకాన్ని ప్రురించడం, తర్వాత కంపెనీ మందులు తయారు చేసి పంపిణీ చేయడం - ఇవీ అతని ఉద్యోగ ధర్మాలు.

పల్లెల్లో, పట్టణాల్లో జీవించే వారికి చాలా విలువైన మందులు తెలిసి కూడా వాటి ఉపయోగం అంతగా తెలియకపోవడంతో తగిన జాగ్రత్త వహించలేక పోతున్నారు. అందువల్ల ప్రజలను ఎడ్యుకేట్ చేయాలన్న ఉద్దేశ్యంతో ఈ పని ప్రారంభించాడు.

ఒక్కొక్క గ్రామం మరియు పట్టణ ప్రజల ఆధారం తీసుకొని ఒక మెడికల్ ఆఫీసరు ఒక సంవత్సరంలో తనకు అప్పజెప్పిన గ్రామంలో తిరిగి కలెక్టు చేసి కంపెనీకి పంపడం జరుగుతుంది. వారంలో ఒక రోజు సెలవు. కేటరింగ్, రూంరెంటు ఇతర ఛార్జీలన్నీ కంపెనీ భరిస్తుంది. కంపెనీ ఆఫీసర్ తనకు ఉపయోగపడే ప్రదేశంలో వుండవచ్చు.

సమీర్ సిటీలో రెంటల్‌గా వుంటున్నాడు. ఒక నెల గడిచాక ప్రక్కింటి రజని ఆమె భర్త ప్రవీణ్‌తో

పరిచయం ఏర్పడింది. ప్రవీణ్ కనబడితే "అన్నం తిన్నావా! పనికి వెళ్తున్నావా ఏంటి!" అని మాట్లాడించే వాడు.

ఒకరోజు ప్రవీణ్ వచ్చి అప్పు అడిగాడు. అప్పు తీసుకునేటప్పుడు ఆయన సమస్యల గూర్చి ఏకరువు పెట్టాడు. "పెళ్ళై మూడు సంవత్సరాలైనా పిల్లలు కలగ లేదు. డాక్టర్ని సంప్రదిస్తూనే ఉన్నాను. డాక్టర్ ఇద్దరికీ పరీలు చేసి నాలో కొంచెం ప్రాబ్లం ఉంది. కాని పిల్లల్ని కనడానికి తన భార్యకెలాంటి సమస్యలేదు. ట్రీట్మెంట్తో పిల్లలవుతారని చెప్పాడు" అన్నాడు.

ఒకపక్క పిల్లలు పుట్టలేదనే చింత, మరోపక్క మందుల ఖర్చులు, ఇంటి ఖర్చులు, నెలజీతం ఈ ఖర్చులకు సరిపోకపోవడంత చాలా ఇబ్బందిగా వుంది. ప్రతినెలా ఆమాటా ఈమాటా చెప్పి సమీర్ దగ్గర ఖర్చులకు సరిపడే డబ్బు లోన్ తీసుకుంటున్నాడు. ప్రవీణ్ జీతం వచ్చాక వీలునుబట్టి తిరిగి ఇస్తున్నాడు. ఒకనాడు మొదటి షిఫ్ట్ డ్యూటీకై ప్రవీణ్ వెళ్ళిపోయాడు. సమీర్కు సెలవు వుండటంవలన రూమ్లోనే కూర్చుని మందుల గురించి స్టడీ చేస్తున్నాడు.

అప్పటికే రజని వచ్చి ఇవి కొంచెం చూడమంటూ మందు చిట్టీలు ముందు పెట్టింది. సమీర్ తన పని వదులుకొని వాటిని పరిశీలించాడు. అందులో ప్రవీణ్కు సంబంధించిన మూత్ర, వీర్య పరీక్షల రిపోర్ట్లు మరియు డాక్టర్ రాసిన మందుల వివరాలున్నాయి.

సమీర్ పేపర్లు చూసి వాపసిచ్చాడు. "ఇది కామన్ దీనికి ట్రీట్మెంట్ నడుస్తుంది కదూ!" అన్నాడు.

రజని ఏడుస్తూ "ఇంతకంటే ఎక్కువ సమస్యలున్నాయి. రోజులు గడుస్తున్నకొద్దీ ప్రవీణ్ ఆరోగ్యం క్షీణిస్తున్నది. అతని చూస్తూవుంటే భవిష్యత్తు గురించి భయమేస్తున్నది" అన్నది.

"అలాంటిదేమైనా సమస్య వుంటే డాక్టర్ చెప్తాడుగా!" అన్నాడు సమీర్.

"పెళ్ళైనప్పటి నుండి ఇదే సమస్య. నాకు చాలా దుఃఖంగా వుంది. నెలరోజుల క్రితం కలుసుకున్నాం. అప్పుడు ప్రవీణ్ నడుమునొప్పి, కీళ్ళ నొప్పులు అన్నాడు. కాళ్ళు, చేతులు వంకర్లు పోయినవి. డాక్టరుకు చూపిస్తే మందులిచ్చాడు. కానీ మందులు వాడినంత వరకు ఓకే, మళ్ళీ ఎప్పటిలాగే ప్రాబ్లం. ఈమధ్య సిగరెట్, విస్కీ తాగడం అలవాటు చేసుకొన్నాడు"

ఈ మాటలు వింటున్న సమీర్ లేచి నిలబడ్డాడు. రజని ఇంకా చెప్తూనే వుంది.

"రోజు రోజుకి అతడి మెమరి పవర్ కూడా క్షీణించిపోతున్నది. మతిమరుపు ఎక్కువ. మూడు వారాలక్రితం ప్రవీణ్తో మరోసారి కలవగా డీలాపడిపోయాడు. నేను

---

**5** అని కాశీలో కాపరం పెడతామా అనేది దీని పూరింపు.

కొబ్బరికాయ పదిపైసలు నేనెరుగుదు. ఇప్పుడు పది రూపాయలు. అంటే టెంకాయ బేస్మీద యాభైఏళ్ళలో జీవనవ్యయం వందరెట్లు పెరిగినట్టు. "ఇండియన్ ఎకానమీ విత్ కోకోనట్స్" అని ఒక స్టాటిస్టికల్ వ్యాసం రాయాలనుంది.

కాసిని అటుకులు, పట్టెడు కొబ్బరికోరు, ఇంత బెల్లం నాలుగు ఏలక్కాయలు రోట్లో తొక్కి ముద్దలు చెయ్యండి. పెద్దలు యిష్టంగానూ, పెద్దలు కష్టంగానూ తింటారు.

అర్చక స్వాములు కొన్ని టెంపుల్స్లో మాజిక్ చేస్తారు. మన టెంకాయ కొట్టినట్టే కొట్టి, మన వాటా చెక్క మనకిస్తారు. కాని టెంకాయ పగలదు. అక్క డేంటంటే కొబ్బరికాయ పగిలితే దాని రేటు రెండు రూపాయలు. కాయ కాయగా వుంటే మినిమమ్ ఎనిమిది. ఒక నిజం చెప్పి ముగిస్తా.

నేను లెక్కల్లో, హిస్టరీలో వీక్. దేవుడిమీద భారం వేసేవాణ్ణి. మా వూళ్ళో వినాయకుడికి మొక్కేవాణ్ణి. ఒక్కో సబ్జెక్ట్కి ఒక్కో టెంకాయ. పాస్ మార్కులొస్తే చాలు. పాపం, ఏటా పాస్ చేసేవాడు.

నేను మిట్టమధ్యాహ్నం పూజారి నైవేద్యం పెట్టి యింటికి వెళ్ళాక గణపతి మెట్లమీద రెండు కాయలూ కొట్టి, నాలుగు చెక్కలూ యింటికి తెచ్చే వాణ్ణి.

"నీకిప్పుడే యింత తెలివుందిరా. పెద్దయ్యాక లండన్ వెళ్ళిపోతావురా" అని మురిసిపోయేది.

తను చూస్తానో లేదోనని బాధపడేది. థాంక్గాడ్! ఆమె వెళ్ళిపోయింది. చివరకు మనం ఇలా మిగిలాం! ■

భయపడిపోయాను. ముఖంమీద నీళ్ళు చల్లిలేపాను. ఈయనవల్ల నాకు సంతృప్తిలేదు. ఆరోజు నుండి నాతో కలవడం మానుకున్నాడు. ఇప్పుడు పనికి వెళ్ళేటప్పుడు కూడా మందులు వెంట తీసుకొని వెళ్తున్నాడు. నన్ను ఒంటరిదాన్ని చేసి ఈ లోకాన్ని విడిచి వెళ్ళిపోయేటట్లు న్నాడు'' అని రజని ఏడ్చింది.

''మీ మమ్మీ డాడీకి గానీ ప్రవీణ్ మమ్మీ డాడీకి గానీ ఈ విషయం తెలియదా?'' సమీర్ అడిగాడు.

''నాకు పేరెంట్స్ లేరు. వాళ్ళెప్పుడో చనిపోయారు. నాకు ఒక్కడే అన్నయ్య. ఆయన ఫ్యామిలీతో పట్నంలో నౌకరి చేస్తున్నాడు. అది అందనంత దూరంలో వుంది.''

''మా అత్తమ్మకు మావయ్యకు ఈ మధ్య చెప్పాను. మంచి డాక్టర్ దగ్గరికి తీసుకొని వెళ్ళి చూపించారు. ఫలితం శూన్యం ఈ పెళ్ళి నాకిష్టమైనది కాదు. అందు వల్లే మా అన్నయ్య ఇక్కడికి రావడంలేదు. నేను ప్రవీణ్‌ను విడిచి మా అన్నయ్య దగ్గరికెళ్తానని భయం.

''నీది ఇష్టంలేని పెళ్ళా ఏంటి?''

సమీర్ అడగ్గానే రజని కళ్ళల్లోకి నీళ్ళు వచ్చాయి. నాకు ఇష్టంలేదు. నేను కాలేజీకి వెళ్ళే రోజుల్లో ఒక అబ్బాయిని ఇష్టపడ్డాను. ఆ సమయంలో మా ఫాదర్ మరణించడం తర్వాత మా మదర్ ఆరోగ్యం సరిగా లేకపోవడంవల్ల నా పెళ్ళి తొందరగా చేయడానికి ప్రయత్నించారు.

ప్రవీణ్ వాళ్ళ అమ్మా నాన్నతో మాట్లాడి మా అన్నయ్య 'ప్రవీణ్‌కు ఉద్యోగం ఉంది. ఒకే కుర్రాడు. చాలా చక్కనివాడు, అలాంటివాడు ఇలాంటి వాడ'ని

## రెక్కలు

ఆత్మవిశ్వాసం
లక్ష్యసాధనకు
తొలి
సోపానం
        ఆత్మన్యూనత
        అపజయం

రాముడు
సౌమ్యుడు
రావణుడు
కాముడు
        రూపశిల్పి
        బ్రహ్మ!

మానవత
మసిబారితే
మతం
మైలపడ్డట్టే
        లోక కల్యాణం
        ప్రేమతత్త్వం

విజ్ఞానం
ఎదిగే మొక్క
జ్ఞానం
ఫలవృక్షం
        ఎల్లలులేనిది
        వివేకం!

విధ్వంసం
వినాశహేతువు
సర్దుబాటు
సుఖప్రదం
        సంయమనమే
        రహదారి

ధనహీనుడైనా
దానగుణం
మంచినీటి
చెలమ
        లోభి
        క్షారజలధి!

9

8

పోరాటం

స్వల్పకాలమో

దీర్ఘకాలమో

అయితేనేం?

వెట్టికి

విముక్తి

మానవుడు

దానవుడైతే

ప్రకృతి

వికృతే

బినామికాదు

సునామీ!

సత్యం

సర్దుబాటుకాదు

సమాజానికి

దిద్దుబాటు

చిన్నదీపం

ఇల్లంతా వెలుగు!

భౌతిక శుద్ధి

భావశుద్ధి

జీవననౌకకు

రెండు తెడ్లు

ప్రవాహంపై

సుఖయానం!

జె.రామకృష్ణరాజు

చెప్పి బాధపడటం. మదర్ ఆరోగ్యం మరీ సీరియస్ కావడం అన్నయ్యకు కూడా పెళ్ళీడు దాటే వయస్సు రావడంతో విధిలేని పరిస్థితిలో ప్రవీణ్‌తో పెళ్ళి జరిగింది''

''అలాగైతే ఇప్పుడేం చేయాలనుకుంటున్నావు రజనీ!''

''నేను ప్రవీణ్‌ను విడిచిపెట్టాలనుకుంటున్నాను''

వెంటనే సమీర్ ''ఓ! నీవు ఇష్టపడిన అబ్బాయినే మళ్ళీ పెళ్ళి చేసుకుంటావా! ప్రవీణ్‌కు విడాకులిస్తావా!''

''నేను ప్రేమించిన అబ్బాయికి పెళ్ళై ఇద్దరు పిల్లల తండ్రయ్యాడు. ఆ చాప్టర్ క్లోజ్. కానీ ప్రవీణ్‌తో నాకు జిందగీ సరిపోయింది. సమీర్''

''నీవు అనుకున్నంత ఈజీకాదు. భారతీయ స్త్రీ తన భర్తను విడిచిపెట్టడం కత్తిమీద సాములాంటిది. దీని క్కూడా కోర్టు రూల్స్, రెగ్యులేషన్స్ వుంటాయిగా''

రజని ఒకేసారి నవ్వుతూ ''అదంతా తెల్సులే! అందుకే మీ దగ్గరికి వచ్చాను''

''నేను నీకేమి సహాయం చేయగలను?''

''నాకు ఒక పాప కావాలి. మూడేళ్ళ నుండి ఎదురు చూస్తూనే వున్నాను. కానీ పిల్లలు కాలేదు. సమయం వృధా చేసుకొని ఏం లాభం లేదు. ప్రవీణ్‌తో అయ్యే పని కాదు. నాకూ తెలుసు, మీక్కూడా తెలుసు. మీతోనే వీలౌతుంది. మీ కళ్ళు చెబుతున్నాయి. ఒక స్త్రీగా నాకు తెలియదా ఏంటి?

మీరు అందమైన అమ్మాయి వేటలో వున్నారు. నన్ను ఒక్కసారి తల్లిని చేసి నా ఆశ నెరవేర్చండి. నా జీవితం సార్థకమవుతుంది. నాకో దారి ఏర్పడుతుం''దని రజని పలికింది.

'ఒక స్త్రీకి తల్లిని కావాలనే ఆశ ఎప్పుడైనా వుంటుంది. కానీ ఇక్కడేమయ్యింది? రజనికి తల్లి అవడానికి అవకాశం వున్నా, భర్త దౌర్బల్యం వలన ఆ భాగ్యానికి నోచుకోలేకపోవడం, ఎంత నిరాశో జీవితంలో! ఇష్టమైన అబ్బాయితో పెళ్ళికాకపోవడం, పెళ్ళైనా భాగస్వామి రోగాల పాలుకావడం ఆమె ఆశలు మరియు వయసు కోర్కెలు అలాగే మిగిలిపోవడం. మొత్తం జీవితమే నిరాశతో నిండిపోయింది. ఇప్పుడు నాకు మంచి అవకాశం దొరికింది. ఆ అదృష్టం రజని రూపంలో నన్ను వెతుక్కుంటూ వచ్చింది. ఇంపైన ఈ బంగారు బొమ్మను తల్లిని చేసే భాగ్యం దానికి తోడు ఆనందమూ అనుభవించవచ్చు'' ఈవిధంగా ఊహలు చేస్తున్నాడు సమీర్.

కొంచెంసేపు మౌనంగా వుండి ''ఇప్పుడే చేసేది?

## నీటి 'పాత్ర'

**నీ**రు

వర్తకపు సరుకు కాకుండా

రాగి మరచెంబులూ

ఇత్తడి మరచెంబులూ

స్టీలు మరచెంబులూ

ఆయా కాలాల్లో

ప్రముఖ 'పాత్ర'నే పోషించాయి!?

* * *

తర్వాత

'మిల్టన్', 'సెల్లో'లొచ్చాయి!

బుడగల్లా పేలిపోయాయి!?

* * *

నీరు

వర్తకపు సరుకయ్యింది!

పెట్‌బాటిళ్ళదే రాజ్యమైంది!?

'తాగు, పారెయ్యి' నినాదమైంది!

ఎవడిచేతిలో చూడు, ఆ బాటిలే!

కొనుక్కున్నదో? పారేసిందో?

ఎవడిస్థాయికి తగ్గట్టు వాడు!

లీటరు రూపాయి దగ్గర్నుంచీ... నీరు!?

స్థానికంగానూ... అంతర్జాతీయం

గానూ... 'పాడుగానూ'...!?

'అమ్మా! కాసిని మంచినీళ్ళు!'

ఏ గడపలోనూ వినిపించడంలేదు!!

ఎవరూ దోసిలిపట్టడంలేదు!!!

అసలే కొనుక్కున్న నీళ్ళు!?

ఆపై బంగారంలాంటి నీళ్ళు!?

యేటా నీటి అమ్మకాలు,

వందలకోట్లలోనే!

రేపు, వేలూ లక్షలూ కోట్లు!!

మన నీటికీ

మన నోటికీ మధ్యన

బహుళజాతి సంస్థలు

'పెట్' రూపంలో!?

'ఈ పెట్' పెటేల్మని పగిలిపోను...!?

లకుమ

సంతాన భాగ్యం ప్రసాదించమని ఒక పురుషుడి దగ్గరికి వచ్చిన స్త్రీ ఆశ నెరవేర్చే అందరిలాంటి మామూలు వ్యక్తిలా ప్రవర్తించాలా? లేక ఒక డాక్టరు లాగా ప్రవర్తించాలా? మీమాంసలో పడ్డాడు సమీర్.

ఇంతలో రజని నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ ''సమీర్. ఏంటి సైలెన్స్ అయిపోయావు? విడిచిపెట్టు. స్త్రీ గురించి మగాళ్ళంతా ఒకేలాగ ట్రీట్‌చేస్తారు. ఎంజాయ్ చేయడానికి స్త్రీ శరీరం కావాలి. ఆమె సుఖదుఃఖాలు వద్దు. ఆమె ఆశ, ఆకాంక్ష, స్పందన ఏదీ వద్దు కదూ! బిగ్గరగా అరిచింది.

''అలా కాదు. ఛీ... ఛీ... నీకు ఇతరులవల్ల సంతానం కలిగితే ప్రవీణ్ ఎలా భరించగలడని ఆలోచిస్తున్నా''నని సమీర్ జవాబిచ్చాడు.

''ఆ రియాక్షన్ ఎలా వున్నా నాకెలాంటి ఫరకు పడదు. అదంతా ఆలోచించే నేను నీ దగ్గరికి వచ్చాను'' అంది రజని దృఢ నిశ్చయానికి వచ్చి.

''ఓకే కాని నీవు 50 రోజులవరకు నాకోసం ఎదురు చూడాల్సి వుంటుంది. నీకు చిన్న పరీక్షలాంటిదనుకో! ఎందుకంటే మీ ఇద్దరు భార్యాభర్తలు ఏ సమయంలోనైనా బాగయ్యే అవకాశం వుండొచ్చు. అందువల్లే

50రోజుల్లో మీరిద్దరూ కలుసుకోలేదని నాకు కన్‌ఫాం అయినట్లైతే నేను ఈ చిన్న ఆశ నెరవేర్చగలను. అప్పటి దాకా ఓపికపట్టాల్సి వుంటుంది. ఇలాంటి విపరీతమైన కోరిక ఉండడంతో ఏమీ బాధలేదు. మూడేళ్ళు గడి చాయి. యాభై (50) రోజులు ఎక్కువేమీ కాదు''

''50 రోజులు గడిచాక పక్కానేగా!'' రజని అను మానంతో అడిగింది.

''అబద్ధం కాదు పక్కానే'' అని సమీర్ భరోసా ఇచ్చాడు.

''సరే మంచిది. మనం తరువాత కలుసుకుందా మ''ని రజని చెప్పి, తెచ్చిన మెడికల్ రిపోర్ట్స్ తీసుకొని వెళ్ళిపోయింది.

సమీర్ ఆలోచిస్తూ అలాగే పడుకున్నాడు. మరుసటి రోజు సమీర్ ఓ గ్రామానికి వెళ్ళాడు. అక్కడ ఒక ముస లాయన ద్వారా మనుష్యుల్లో వుండే వీర్యము, వర్కింగ్ కండిషన్స్ మరియు ప్రాబ్లమ్స్ గూర్చి విన్నాడు. బహుశా

## బ్రతుకు భయం!

టెక్నాలజీ పెరిగింది
సుఖాలన్నీ వాడికి
కష్టాలన్నీ నాకు
బ్రతుకు భయం పెరిగింది
విత్తనాలు మొలకెత్తవు
మొలకెత్తినా పంటకురావు
పంటకొచ్చాక వరద బురద
మిగిలిన అరాకొరా
దళారీలతో పైసలు రావు!
కిక్కిరిసిన బస్సుల్లో
పర్సుకొట్టేసిన వాళ్ళు
పరుగులిడుతున్న రైలులో
చైను లాగేసిన వాళ్ళు
ఆసుపత్రుల్లో రోగాలకు
ఖరీదుకట్టే సిబ్బంది!
వీధివీధిగా వెలసిన బార్లు
ఆపై వాతావరణ కాలుష్యం
త్రాగేనీటిలో వ్యర్థాలు
రకరకాల మోసాలతో వ్యవస్థపాట్లు
బ్రతుకు భయం పట్టుకుంది
రాస్తారోకోలు
బస్సులు తగలెట్టడాలు
ఆసిడ్లు పోసేయడాలు
కిడ్నాపులు చేసేయడం
కౌంటర్లు ఎన్‌కౌంటర్లు
ఎల్లో జర్నలిజాలు
పచ్చకామెర్ల జ్వరాలూ
స్వార్థరాజకీయాలూ
అంతరిక్ష పరిశోధనలకు
కోట్ల ఖర్చులు
ఆరోగ్య పథకాలకు (కొరవడిన)
ఆర్థిక ఇబ్బందులు
బ్రతుకు భయం పట్టుకుంది
ప్రతివాడూ స్వార్థం కొంత వదిలి
బడుగువాడికి సాయపడితేనే
సమాజం నిలదొక్కుకుంటుంది!
మహాత్ముని కల నిజమవుతుంది!!

మరో భారతీయుడు

## తెలుగు వెలుగులు

జిలుగు వెలుగులు
తెలుగు వెలుగులు
చిలుక పలుకులు
జిలుగు తెలుగులు!
తేట తెరుగుల
తీయ తెనుగులు
తేనె తెలుగుల
ముద్దు పలుకులు!
తెలుగు కవితను
మొదట చాటిన
నన్నయార్యుని
ఆది కవిత!
కండ చక్కెర
కవిత నింపిన
తిక్కనార్యుని
అద్వితీయము!
నన్నయార్యుని
తిక్కయజ్వను
అనుసరించిన
ముక్కంటిదాసుడు!
మకరంద మాధురి
తెలుగు నింపిన
పోతనార్యుని
రమ్య కవిత!
'దేశభాషల
తెలుగు లెస్స'ను
కృష్ణరాయల
చాటు పలుకు!
'వాణి నా రాణి'
అంటూ స,
వాలు చేసిన
పినవీరభద్రుడు!

13

ప్రవీణ్‌ది కూడా ఇలాంటి సమస్యే కావచ్చు అను కొన్నాడు.

అందుకే మూడేళ్ళ నుండి డాక్టర్ని సంప్రదించినా ఫలితం శూన్యం. ఇది ఇంకోరకమైన సమస్య కావచ్చు. ఈ సమస్య గూర్చి రజనీకి తెలుసేమో! అందువల్ల విడిగా వుంటుందేమో! ఏదేమైనా కావచ్చు కానీ, తాను కొంచెం జాగ్రత్త వహించాల్సిందే! మొదట ప్రవీణ్‌ను కలిసి అతడి సమస్యలు తెలుసుకోవాలి.

ఒకసారి రజనీతో శారీరకంగా కలిశాక తర్వాత ఆమెతో దూరంగా వుండడం చాలా కష్టం కావచ్చు. ఎందుకంటే అంత అందమైన బంగారు వన్నె పట్టు తివాచీలాంటిది, ఆ లేడీ. ప్రవీణ్ పళ్ళెంలో పంచభక్ష్య పరమాన్నమున్నప్పటికీ హాయిగా తినలేకపోతున్నాడు. ప్రవీణ్‌కు మనశ్శాంతి కలిగించాలి అతడి సహకారం తోనే వాళ్ళిద్దర్నీ కలపాలి రేపు. నేను వాళ్ళ నోట్లో ఉన్న అన్నాన్ని కోరుకోవచ్చునా!

రోజులు వేగంగా వెళ్తున్నాయనిపిస్తుంది. అప్పు డప్పుడు రజని చేసిన స్పెషల్ వంటకాలు సమీర్ రూంలో వచ్చి వాలుతున్నాయి. రజని రావడం పోవడం హ్యాపీగా అనిపిస్తుంది. రజని, సమీర్ చాలాసార్లు కూర్చొని నవ్వుతూ మాట్లాడుకుంటున్నారు. ఎప్పుడూ ప్రవీణ్ గూర్చే చర్చ!

''ఇప్పుడిప్పుడే ప్రవీణ్ ఆరోగ్యంలో కొంచెం మెరుగు కనిపిస్తున్నది. ఆ విదేశీ మందులు మానేసి ప్రస్తుతం ఆయుర్వేద మందులు వాడుతున్నాడు. ఏవో ఆకులు తింటున్నాడు. అతడు ఏ సన్యాసి దగ్గరికి

వెళ్ళాడో ఆ సన్యాసి పేరేమోనంటూ'' నవ్వింది రజని.

రజని సన్యాసి అనగానే సమీర్ కూడా నవ్వడం మొదలుపెట్టాడు.

''ప్రవీణ్ ప్రస్తుతం సిగరెట్, వైన్ తాగడం మానే సాడు. కోపం, అనారోగ్యం అంతగా కనబడటంలేదు. నన్ను కలవకూడదని ఏవో ఆలోచనల్లో మునిగివుం టాడు. రోజు పాలు, టిఫిన్, తక్కువ మాట్లాడటం, టీవి చూడటం అంతే!''

''ఎందుకు ఆ విధంగా అయ్యాడని'' సమీర్ అడి గాడు.

''అలా చేయడంద్వారా ఆరోగ్యం మెరుగుపడు తుందా? నాకు అనుమానంగా వుంది''

సమీర్ ''ఎందుకు అనుమానం? నేను నీతో మాట్లాడేటప్పుడు, నవ్వేటప్పుడు చాలాసార్లు చూసిన ప్రవీణ్ 'నా భార్య నా నుండి దూరమయ్యేలోపు నా అనారోగ్యం దూరమౌతుందని చూపించడానికేమో ఆలోచిస్తున్నాడు!''

''ఎలాగైనా కానివ్వండి. ఇంకా కొన్ని రోజులే వుందిగా! నీఆశ నెరవేరుగాక'' అంటూ భుజాన్ని తట్టినట్లు చేసి రజనిని అక్కడ నుండి పంపించాడు.

మంత్ లాస్ట్ డే ప్రవీణ్ షిఫ్ట్ డ్యూటీకి పోవాల్సి వుంది. కాని ఆరోజు సెలవుమీద ఇంటిలోనే వుండిపోయాడు. రజని ప్రొద్దున బ్రేక్‌ఫాస్ట్ చేసి బట్టలు వాష్ చేయడం మొదలుపెట్టింది. ప్రవీణ్ బ్రేక్‌ఫాస్ట్ చేసి పాలుతాగి టీవి ముందు కూర్చున్నాడు.

ప్రవీణ్ ఈరోజు సెలవు ఎందుకు పెట్టాడు? ఆలోచి స్తూనే బట్టలుతికి, బకెట్లో వేడినీళ్ళు తీసుకొని స్నానం చేయడానికి బాత్‌రూంలోకి వెళ్ళింది. నీళ్ళు పోసు కుందామని సోప్‌కోసం చెయ్యి పెట్టగా చిన్నముక్కే వుంది.

సోప్ తేవడం మరచిపోయాననుకొని భర్తను పిలిచి ''నేను స్నానం చేయడానికి బాత్‌రూంలోకి వచ్చాను, ప్లీజ్ సోపివ్వండి'' అంది.

టీవి చూస్తూ ప్రవీణ్ ''నీ మతిమరపు పెద్ద బీమా రిలా తయారయ్యింది'' అంటూ సోప్ తీసుకొని బాత్ రూం దగ్గరికి వచ్చాడు.

రజని కొంచెం డోర్ తెరచి చేయి బయటకు చాపి సోప్ ఇవ్వమంది. ప్రవీణ్ ఆమె చేతికి సోప్ ఇస్తుండగా

---

12

ముక్కుతిమ్మన
ముద్దు పలుకు
పారిజాతపు
పరిమళమ్ము!
చాటు ధారల
సొంపు నింపిన
సీసమాలికల
శ్రీనాథుడు!
కప్పురపు
విడియంపు సొంపు
అల్లికలో
జిగిబిగిని చూపిన
'మనుచరిత్ర' నల్లిన
అల్లసాని పెద్దనార్యుడు!
మేడిపండు
సంఘమందున
పొట్టవిప్పి కుళ్ళు చూపిన,
'పురుష్యులందు
పుణ్యపురుషులు
వేర'ని చాటి చెప్పిన
'ప్రజల కవి' వేమన్న యోగి!
జిలుగు వెలుగుల
తెలుగు వెలుగులు!
తేనెపలుకుల
మెరుగు వెలుగులు!

శ్రీవత్స

జారి డోర్ బయటపడింది. ఛీ... క్రిందపడిపోయింది. డోర్ తెరచి ప్రవీణ్ ఆమె చేతిలో పెట్టి ప్రెస్ చేశాడు. రజని హఠాత్తుగా చేయి లోనికి తీసుకోవడానికి ప్రయత్నించింది.

సోప్‌తో సహా ప్రవీణ్ బాత్‌రూంలోకి వెళ్ళాడు. రజని లోపలకెందుకొచ్చావని అడిగేలోపు సోప్ క్రిందకి జారి పోయింది. ఆ సమయంలో ప్రవీణ్ రెండు చేతుల్తో రజనిని కౌగిలించుకొని ముద్దుల వర్షం కురిపించాడు. సర్‌ప్రైజ్‌గా రియాక్షన్ తెలియకుండానే రజని, ప్రవీణ్ పాముల్లా అల్లుకుపోయారు.

వద్దు, ప్లీజ్ వద్దు. మీ ఆరోగ్యం బాగులేదు. అంటూనే రజని, ప్రవీణ్‌తో కలిసిపోయింది. ఒంటిమీది గుడ్డలు సిగ్గుతో పక్కకు జరిగాయి. ఎక్కడలేని సంతోషం ఆకాశాన్ని తాకింది. ట్యాప్ నీళ్ళు బకెట్ నుండి బయటికి పోతున్నవి. వీళ్ళిక్కడే ఇన్నాళ్ళ నరకానికి ప్రతీకారం తీర్చుకుంటున్నారు.

చాన్నాళ్ళు హృదయంలో దాగిన వేడి మెల్లగా చల్లారుతున్నది. బాత్‌రూంలో పడిపోయిన సోప్ నీళ్ళలో కరిగిపోతున్నది. నీళ్ళు సబ్బుతో కలిసి తెల్లని నురగ కమ్మని వాసన వెదజల్లుతున్నది. కొంచెం సేపయ్యాక రజని తేరుకొని నీళ్ళ ట్యాప్ బంద్ చేసింది.

రజనిని ముద్దులతో మురిపిస్తూ సిగ్గుతో ప్రక్కకు జరిగిన బట్టల్ని ఏకం చేసి తలక్రింద దిండులా పెట్టి చూస్తూనే వున్నాడు. రజని కళ్ళు తెరచి చూసింది. ప్రవీణ్ నవ్వుతూ కనిపించాడు. ఆమె సిగ్గుతో మళ్ళీ కళ్ళు మూసుకుంది.

''ప్రవీణ్ ఇకనైనా లేవవా అనగానే చేతుల్ని నడుము దగ్గర వేసి కూర్చోబెట్టాడు. ప్రక్కన కూర్చొని ఏంటి? ఇలా చేశావు సెలవు ఇందుకేనా తీసుకుందని రజని మందలించినది''

అతడి పళ్ళు ఆమె పెదాల్ని గులాబీ ముళ్ళలా గుచ్చుకున్నవి.

''నీకు సిగ్గు, శరం లేదా!'' మళ్ళా ముద్దుపెట్టడానికి సిద్ధమయ్యాడు ప్రవీణ్.

రజని అతడి చేతులన్ని పక్కకు నెట్టింది. ''ఆరోగ్యం గూర్చి నీకు చింతలేదా ఏంటి? మొదట నీవు బయటకు వెళ్ళు. నేను స్నానం చేయాలి. ఎవరైనా చూస్తే ఏమనుకుంటారు? ప్లీజ్ నన్ను వదులు''

ప్రవీణ్ ఆమె భుజంమీద చేయివేసి ''డోరుకు తాళం వేసి వచ్చాను. ఎవరికీ ఏమీ కనబడదు. నేను కూడా స్నానం చేయలేదు. ఇద్దరం కలిసి స్నానం చేద్దామ''న్నాడు.

రజని ప్రవీణ్‌లో హఠాత్తుగా వచ్చిన మార్పును చూసి ఆశ్చర్యపడి ''తాళంవేసి వచ్చావా? ఇదంతా నీ ప్రీప్లానింగ్‌లాగే కనబడుతున్నద''ని భుజం తట్టింది.

ప్రవీణ్ నవ్వుతూ చేతిమీద ముద్దుపెట్టి ''ఐ లవ్ యు'' అంటూ బయటకు వస్తూ రజని చేయి తీసి బకెట్‌లోని నీళ్ళు తొందర తొందరగా పోసుకొని సోప్ కోసం చూశాడు. వద్దనుకున్నాడు. ఇప్పటిదాకా సోప్ వల్లనే ఇదంతా జరిగిందనుకుంటూ లోలోపల నవ్వుకున్నాడు.

బాత్‌రూంలో జరిగిన సంఘటన తర్వాత రజని మూడు నాలుగు రోజులు సమీర్ రూంవైపు వెళ్ళలేదు. కనబడితే మాత్రం నవ్వినట్లు చేసేది. సమీర్ కూడా నవ్వుతూ తన పనుల్లో చాలా బిజీగా వున్నాడు. బాత్‌రూంలో సంఘటన మాకిద్దరికే తెలుసు నేను చెబితేనే సమీర్‌కు తెలుస్తుంది. నేను చెప్పనట్లైతే అతడికి తెలియదు. 'మరి నేనెందుకు భయపడాలి' సమీర్‌ను ఎప్పటిలాగే చూస్తున్నది.

రోజులు వారాలు గడిచి సమీర్ ఇచ్చిన 50 రోజుల గడువు పూర్తయింది. రజనికి ఎక్కడలేని భయం వేసింది. 50 రోజులు గడిచేముందు పిరియడ్స్ కావాల్సింది. కాలేదు, ఎందుకిలా అయ్యిందనుకుంటుండగా బాత్‌రూంలో సంఘటన గుర్తుకు వచ్చింది.

చేతులు నడుంమీద వేసుకొని నడుస్తూ ఇన్ని రోజుల నుండి ప్రవీణ్ ప్రయత్నించినప్పటికీ కాలేదు. ఇప్పుడొకసారి కలిస్తే ప్రెగ్నెన్సీ వస్తుందా? అలాగైతే ఈయన ఆరోగ్యం కూడా బాగులేదు కదా! ఇప్పుడు నా కడుపులో పాప తయారౌతున్నదా! రేపైనా ఎమ్‌సి వస్తుందేమోనని ఆశతో వుంది.

మరునాడు కూడా అదే ఆలోచనతో గడిపింది. కాని ఎమ్‌సి కాలేదు. నిజంగానే భయపడింది. ప్రవీణ్‌తో దూరముండడానికి ప్రయత్నించినా ఏమయ్యింది! ఆరోజు ఆయనతో అలా కలవకుంటే బాగుండేది. నీ ఆరోగ్యం బాగాలేదని చెప్పి దూరంగా వుండేది. రజని భయంతో ప్రవీణ్ ఆరోగ్యం మెరుగయ్యిందా ఏంటి? నేనిప్పుడేం చెయ్యాలి? నేనిప్పుడు సమీర్‌కు చెప్పాలా వద్దా! ఈసారి ఈవిషయం గూర్చి చెప్పనట్లైతే సమీర్‌కు ఎలా తెలుస్తుంది? ఆలోచిస్తూ ముందుకు రాలేదు.

కానీ సమీర్ ఇచ్చిన 50 రోజులు అయ్యిందనీ చూస్తే ఎలా? ఆయన చాలా మంచి మనిషి, చెడు ప్రవర్తనలు, చెడ్డ ఆలోచనలు లేవు. అట్లాంటి మనిషికి ఒకసారి అబ

ద్ధం చెబితే ఆయన అంతరాత్మలో ఎలా వుంటుందోనని ఆలోచించింది.

సమీర్‌తో కలిసి మాట్లాడితే విషయం తెలుస్తుంది. కాని బాత్‌రూంలోని సంఘటన చెప్పకూడదని భావించింది. నేటితో 55వ రోజు. ప్రవీణ్ సెకండ్ షిఫ్ట్ డ్యూటీ కెళ్ళాడు. రజని సాయంత్రం సమీర్ రూమ్‌కి వెళ్ళింది. సమీర్ ఏవో నోట్స్ రాసుకుంటూ వున్నాడు.

సమీర్ చూసి ''ఏంటి? డల్‌గా వున్నావ''ని అడిగాడు.

రజని కొంచెం భయంతో ''అలా ఏంలేదు. కొంచెం మనసే డల్‌గా వుందని'' చెప్పింది.

''ఎందుకో నీవు భయపడుతున్నట్లు కనిపిస్తున్నావు. ఎందుకో తెలియదు''

రజని డల్‌గా వుండి కూడా సమీర్ ముఖంచూసి మెల్లగా నవ్వింది.

అంతలో సమీర్ ''నువ్వేదో ఫీలింగ్‌లో వున్నావు. ఏంటో చెప్పు''

హఠాత్తుగా రజని ''నీకు తెలుసు చెప్పవా!''

సమీర్ నవ్వుతూ అతని రెండు వేళ్ళు పొట్టవైపు చూపిస్తూ ''నీ కడుపులో పాప తయారౌతుంది. అందుకే నీ మనసంతా భయంగా వుంది''

భయంతో రజని నేనిపుడు అబద్ధం చెప్పడంవల్ల లాభంలేదు. అనుకొని ''నీకెలా తెలుసు! సారీ సమీర్ నీవిచ్చిన 50 రోజుల గడువు ఫెయిలయ్యింది''

''విఫలం కాలేదు రజని గారు, సఫలం అయ్యింది. ప్రవీణ్ నీ భర్తే సంతోషించమని''ని చెప్తూ 'మనిషి శరీరం, వాటి అంగాల గూర్చి క్షుణ్ణంగా తెలసిన మనిషిని ఈ విషయం తెలుసుకోవడం పెద్ద సమస్యేమి కాదు. విడిచిపెట్టు.

మీరిద్దరూ శారీరకంగా కలిసి 25 రోజులు అయ్యిందిగా ఇంకొన్ని రోజుల తర్వాత డాక్టర్ని సంప్రదించి పరీక్షలు చేయించుకోండి. పాజిటివ్ రిపోర్టు వచ్చినట్లైతే నీ భవిష్యత్ జీవితం గూర్చి ఆలోచించాలి. మన మధ్య జరిగిన మాటలు మనసులోనేవుంచుకో! నన్ను మరచిపో, నేను నీకు కేవలం వెల్ విషర్ని అనుకో! భవిష్యత్‌లో ఎక్కడ కనబడినా నవ్వుతూ ఉండా''లని సమీర్ చెప్పాడు.

సమీర్ మాటలు విన్న రజని గుండె ఎక్కువగా కొట్టుకున్నది. నా గూర్చి ప్రవీణ్ గూర్చి డేట్‌తో సహా ఎలా తెల్సింది! నా ఎమ్.సి డేట్ దాటిపోయిందని ఎలా తెలుసు? రజని ఆలోచిస్తూనే ''డాక్టరు ప్రెగ్నెన్సీ కాలేదని చెబితే ఏం చేసేదని'' అడిగింది.

సమీర్ నవ్వుతూ ''అహ్హహ్హ! నేను మళ్ళీ నీకు ఇంకా 50 రోజులు గడువు ఇవ్వాలా!''

రజనికి సిగ్గువేసింది. ఒక్క సెకను కూడా ఆగకుండా డాక్టర్ని సంప్రదించాక నీకు చెబుతానంటూ వెళ్ళిపోతుండగా ''నేను చెప్పింది ఓకే. మంచి వార్తే వస్తుంద''ని సమీర్ అన్నాడు.

కొన్నిరోజులు గడిచాక రజని మెన్సెస్ డేట్ గూర్చి ప్రవీణ్‌కు చెప్పగా, డాక్టర్ దగ్గరికి రజనిని తీసుకు వెళ్ళాడు. డాక్టర్ పరీక్షలు చేసి షి ఈజ్ ప్రెగ్నెంట్ అన్నాడు. ఇన్ని సంవత్సరాల నుండి ఎదురుచూసింది ఇందుకోసమే! చక్కని వార్తతో ఇద్దరూ సంతోషంలో మునిగారు. చేయి చేయి కలుపుకొని పార్కు, హోటల్, క్లబ్, సినిమా, షికార్లు కొట్టారు.

తర్వాత సమీర్‌కు చెప్పారు. ఆయన కూడా ఆనందించాడు. త్వరలోనే ప్రవీణ్ ఆరోగ్యం చాలా మెరుగయ్యింది. ఎంతో ఆరోగ్యంగా కనబడుతున్నాడు. పేరెంట్స్‌కి విషయం తెలిపారు. రజనికి శ్రీమంతం చేశారు. డాక్టర్ మధ్య మధ్యలో పరీక్షిస్తూ కడుపులో పిండం ఆరోగ్యంగా వుందనీ డెలివరీ డేట్ ఇచ్చాడు.

గ్రామంలో పెద్ద హాస్పిటల్ లేకపోవడంతో సిటీలోనే డెలివరీ కానిద్దాం. ఆ సమయంలో మేము వస్తామని పేరెంట్స్ ప్రవీణ్ రజనికి ధైర్యం చెప్పారు. ఆ సమయంలో సమీర్ పర్సనల్ వర్కుమీద సెలవు తీసుకొని వెళ్ళిపోయాడు. ఐదు రోజులైనాక తిరిగి వచ్చాడు. చెట్లు చిగురిస్తున్నవి, కోయిలలు కూస్తున్నవి చైత్రమాసం. ఆ మాసంలోనే రజని డెలివరీ అయ్యింది. ప్రవీణ్ పేరెంట్స్ తోడుగా అక్కడే వున్నారు.

సమీర్ బేబిని చూసి ''వెరీ గుడ్ బేబి వెరీ గుడ్. కళ్ళు, ముక్కు మీ డాడీలాగ వున్నవి, శరీరం అంతా మీ మమ్మీ కలరే. ఇద్దరూ కలిసి తయారు చేసినట్లున్నా''రంటూ ప్రవీణ్ రజనిని చూస్తూ కన్ను గిలిపి కంగ్రాచ్యులేషన్ చెబుతూ చేయి కలిపాడు.

మాటల్లోనే ప్రవీణ్ పేరెంట్స్ మేము ఇంటికి వెళ్ళి భోంచేసి వస్తామని వెళ్ళిపోయారు. నేను కాఫీ, కొబ్బరి బొండాం తీసుకువస్తానని ప్రవీణ్ బయటికి వచ్చాడు.

సమీర్ మెల్లగా నవ్వి రజని దగ్గరకొచ్చాడు. ''అంతా బాగే కాని ఈ బేబి సన్యాసిలా తయారైతే నీకు సంతోషమేనా!''

రజనికి ఆశ్చర్యం వేసింది. 'సన్యాసి' ఎందుకలా! సమీర్ వెనుక స్ట్రైట్‌గా కూర్చొని మొదట ఒకసారి

నీవు మందుల గూర్చి చెబుతూ ''ప్రవీణ్ తేనె మరియు ఆయుర్వేద మందుల్ని వాడుతున్నాడు. ఎందుకో సన్యాసి దగ్గరికి వెళ్ళి ఉంటాడని చెప్పావు. నీకు జ్ఞాపకం వుందా!''

రజని జ్ఞప్తికి తెచ్చుకొని యస్. ''ఇప్పుడెందుకు ఆ మాటలు జ్ఞాపకం చేస్తున్నారు''

''ఆ సన్యాసి మరెవ్వరో కాదు నేనే''

''నీవు వెల్ విషర్'' భయంతో రజని ''ఓ భగవంతుడా! నీవు అలాగైతే ఇప్పటి వరకు ఆమాట నాకెందుకు చెప్పలేదు. మన మధ్యన జరిగిన మాటలన్నీ ప్రవీణ్‌కు తెలుసా ఏంటి?''

''భయపడకు, ఆయనకు తెలియదు. మీ ఇద్దరి మధ్య విషయాలు ఒకరివి ఇంకొకరికీ తెలియదు అవన్నియు నా దగ్గరే వున్నవి. వుండనివ్వండి.

రజని ''ప్రామిస్'' అంటూ చేయి చాపగా, సమీర్ ఆమె చేతిలో చేయి వేసి ''ప్రామిస్'' అన్నాడు.

''ఆయనకు తేనె మరియు ఆయుర్వేద మందులు నీవిచ్చావా ఏంటి? నీకెలా తెలుసు'' అన్నది రజని.

సమీర్ చేయి తీసి కొంచెం వెనుకకు జరిగి యస్. నేను ఇచ్చాను. పల్లెకు నేను వెళ్ళినప్పుడు ఒక ముసలాయన ద్వారా మందుల గూర్చి తెలిసింది. వీర్యం ఎదుగుదల మరియు శక్తి కోసం తీసుకువచ్చాను. మా కంపెనీ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ మేనేజర్ని కలిసి చెప్పాను.

ఆయన ఆశ్చర్యపడి వెంటనే మందులరూపంలో మార్చి క్వాలిటీ కంట్రోల్ విభాగానికి పంపించారు. అక్కడ కూడా టెస్ట్‌లు నిర్వహించాక మంచి ఫలితం వచ్చింది. పదిమందిని సెలక్టు చేసి ప్రయోగించాక మంచి రిజల్టు వచ్చింది.

కంపెనీలో మంచి పేరు వచ్చింది. అదే నేను మొదట మామూలు గోళీల రూపంలో ఇచ్చానని సమీర్ తెల్పెను.

ప్రవీణ్ మొదట డాక్టర్ నుండి మందులు తెచ్చుకొని వాడేవాడు కాని వాటితో ఏమీ ప్రయోజనం లేకుండెను. ప్రవీణ్ డాక్టర్ చెప్పిన మందలు వాడేవాడు కాని అతని సమస్య డాక్టరుకు కూడా క్లియర్‌గా వివరించలేదు. అందువల్ల డాక్టర్ పైపైనే చూస్తూ వీర్యాభివృద్ధి సమస్యకు సంబంధించిన మందులు ఇస్తుండేవాడు. వాటితో ఏమి లాభం లేకపోయింది. నాకుగాని, డాక్టర్కుగాని అలాంటిదేమీ చెప్పలేకపోయాడు. రోజు వీర్యాన్ని వృథా చేసుకుని స్వయంతృప్తి పొందేవాడు.

''నా దగ్గర ప్రవీణ్ ఎప్పుడు సెక్స్ విషయంలో అప్పీల్ చేసేవాడు కాదు. మరీ ఇంకెవరితోనైనా అక్రమ సంబంధం వుండెనా!'' రజని అడిగింది.

''ఆపు నీ మాటలు. ఛీ... ఛీ... అలాంటిదేమి లేదు. నిజంగా విషయానికి సంబంధించి నీవు చాలా అదృష్టవంతురాలివి. స్వయంతృప్తి కోసం పెళ్ళికి ముందు చేస్తూ అదే అలవాటుగా మారిపోయింది. దానికితోడు సారా, సిగరెట్‌వల్ల కూడా క్రోమోసోమ్‌లు రియాక్షన్ చేసేవి. అందుకే ఆయన వీర్యానికి పవర్ తగ్గిపోయి బలహీనుడయ్యాడు. మెమొరి పవర్ కూడా తగ్గడం మొదలయ్యింది. కాళ్ళు చేతులు కూడా సక్రమంగా పనిచేయలేకపోయెను. ఇంకొన్నాళ్ళయితే పొగలటై గుండెపోటు వచ్చి మరణించడం జరిగేది.

1989లో దీని గూర్చి తెలిసి కూడా ప్రతి మనిషి తన సెక్స్ కోరిక నెరవేర్చుకునేవారు. ఆనందం పొందేవారు. అందుకే ప్రచారం చేయలేదు. నీరు ఎక్కువ త్రాగినా నష్టమే! అట్లాగే ఏ పని ఎక్కువ చేసినా నష్టమే జరుగుతుందని వార్నింగిచ్చాడు.

''ఇక్కడ మొదలంతా ఆత్మవిశ్వాసంమీదే'' ఎక్కువ తక్కువ రెండింటి మధ్య ఎక్కువ చేస్తూ స్వయంతృప్తి పొందటం తర్వాత కాళ్ళనొప్పి, చేతులనొప్పి, ఇంకా మతిమరుపు, రక్తప్రసరణ సరిగా జరగలేక తిమ్మిర్లు రావడం, మానసికంగా కృంగిపోవడం జరుగుతుంది. ఏదైనా నిదానంగానే తెలుస్తుంది. సారా త్రాగితే గుండెపోటు ఆపవచ్చా! సిగరెట్ పీల్చితే తెలివి పెరుగునా, ఆస్తమా రోగి లిక్కర్ తాగితే ఆరోగ్యంగా ఉంటారా చెప్పు. స్త్రీ ప్రెగ్నెన్సీ తెలిసాక 6 నెలలు దాకా సెక్సులో పాల్గొంటే పిండంమీద అసరుపడకుండా వుంటుందా చెప్పు.

చెప్పే డాక్టర్లు ఎంత చెబుతారు! ఆవిధంగా స్వయం తృప్తితో ఆరోగ్యానికి కీడు కాదుగాని మంచిది కాదు. ఒకమనిషి తానుచేసే పని తప్పని తెలిస్తే నిద్రపోవడానికి కూడా మనస్సు ఒప్పుకోదు. దుఃఖంతో నింపుతుంది. అదే నిజము. ఎంతైనా తప్పు లేదని అనుకుంటే అంతే! తర్వాత ఇలాగే అవుతుంది.

''ఇంత తెలిసి 50 రోజుల గడువు నాకెందుకిచ్చినట్లు? చెప్పి దండగ కదూ!'' సమీర్ నవ్వుతూ నీవు నా దగ్గర ప్రవీణ్‌కు సంబంధించిన మెడికల్ రిపోర్ట్స్ చూపించినా, ఆయన ప్రాబ్లం గూర్చి చెప్పేందుకు నాక్కూడా తెలియదు. అప్పటికే నాకు ప్రవీణ్ వీర్యానికి సంబంధించిన ప్రాబ్లమని తెలుసు. ట్రీట్‌మెంట్ తీసు

# విన్నపం

రెప్పవాల్చని అతని కళ్ళు
విరిసిన పువ్వుల్లా పెదవులు
నా చిన్న నాటినుండీ...
అదే చూపు, అదే చిరునవ్వు
ఆ చపు, చిరునవ్వుల వెనుక
శేష ప్రశ్నల మూటదగున్నట్లుంది
దగ్గరకెళ్ళి చూసిన ప్రతిసారీ
మది తొలిచేసే ప్రశ్నే అది.
బహుశా...
'ఈ లోకం మారదా?
ఆనాటి నాకల సాకారమవ్వదా?!
ఎన్ని త్యాగాలూ...
ఎన్నెన్ని ఉద్యమాలూ...?!' ఇలా
అతని చూపుల్లోకి నే వెళ్ళినప్పుడు అర్థమౌతుంది
'ప్రపంచం కుగ్రామమైపోయింది.
పట్టుకొమ్మలనుకున్న పల్లెల్ని
'సెజ్' బూచి మింగేస్తుంటే...
ఆ పల్లె కన్నబిడ్డ ఉసూరంటూ
పట్నం బాటపడ్తున్నాడు
అప్పుడిక గ్రామస్వరాజ్యం ఎక్కడ వికసిస్తుందీ?
శాంతి కపోతాల రెక్కల చప్పుళ్ళుపోయి
విస్ఫోటనాల అడ్డాగా మారిన
ఈ స్వరాజ్యాన్ని చూడటమా?
అన్న బాధ కనిపిస్తుంది
ఆ మహాత్ముని విగ్రహం ముందు నిలుచుంటే...
అందుకే...
జరిగే ఈ మారణహోమాలపై
యువతరం నడుంబిగించి,
బిగించిన పిడికిళ్ళెత్తాలి
ఐక్యతారాగాలు ఆలపించాలి
అప్పుడు... అప్పుడే...
నిజమైన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరగాలి
పూజ్యబాపూజీ కన్నకలలు నిజమవ్వాలి''
భారతమాతాకీ జై!
భోలో స్వాతంత్ర్య భారత్ కీ జై!!

కొత్తపల్లి మణీత్రినాథరాజు

కుంటున్నారు. తర్వాత సంతానం కల్గుతుందని అనుకున్నారు. మా కంపెనీలో టెస్ట్‌డోస్ ఇచ్చిన మనిషిగూర్చి క్లియర్ రిజల్టు రాలేదు. నాకు ఆ ముసలాయన మీద విశ్వాసం ఉన్నా ప్రత్యక్షంగా వాడడానికి వీలయ్యేది కాదు.

మీరు చెప్పిన తర్వాత ప్రవీణ్ డాక్టర్ దగ్గరికెళ్ళాక గూడా ప్రొగ్రెస్ కనబడలేదు అతని అసలు సమస్యేంటి? రోజులు గడుస్తూవుంటే చాలా వీక్‌గా ఎందుకౌతున్నాడు. దానికి సమాధానం కేవలం ప్రవీణ్ వద్దే దొరికేది. ప్రవీణ్‌కు దీనిగూర్చి చెప్పి వార్నింగ్ ఇచ్చే వాడిని.

ట్రీట్‌మెంట్ 21-40 రోజులు వాడాలని చెప్పారు. 30 రోజుల్లో ప్రవీణ్ ఆరోగ్యం మెరుగనిపించింది. మీరిద్దరు కలవడం నీ ఎమ్.సి డేట్ చూస్తే 20 రోజుల్లో ఔతుందని, 50 రోజుల సమయం తీసుకున్నాను. సమస్యల్ని పరిష్కరించకుండా మిమ్మల్ని దూరంగా వుంచి, దొరికిన అవకాశాన్ని దోచుకోకూడదు. తప్పు చేయవద్దని, ఆపాలనీ నా లక్ష్యం. అందుకే ఈవిధంగా చేశా'' నని ఉన్నది ఉన్నట్లు సమీర్ రజనికి వివరించాడు.

రజని వెంటనే ''నీవు ట్రీట్‌మెంట్ ఇచ్చాక కూడా ప్రవీణ్ ఆరోగ్యం మెరుగుపడనట్లైతే ఏం చేసేవాడవ''ని సమీర్‌ను ప్రశ్నించగా!

నెమ్మదిగా ''నిన్నే పెళ్ళాడేవాడిననీ'' చెప్పాడు.

రజని పాపను ముద్దుపెట్టుకొని సమీర్‌వైపు చూస్తూ రెండు చేతులూ జోడించి ''నీవు నా జీవితంలో భగవంతుడివి'' అన్నది. ''నేనుకాదు ఆ పల్లెటూరి ముసలాయనే! నీవు కృతజ్ఞతలు అతడికే తెలపాలి. నేను 'పెల్‌విషర్ని' మాత్రమే!''. ■